హైకోర్టు ఉత్తర్వులతో పిటిఎం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెద్దతిప్పసముద్రం మండల సర్వసభసమావేశాన్ని జరగకుండా కూటమి నాయకులు అడ్డుకోవడంతో ఎంపిపి, ఎంపిటిసిలు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వులు బేఖాతారు చేస్తూ కూటమి నాయకుల అడ్డుకోవడంతో ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో మంగళవారం మదనపల్లి డిఎస్‌పి కొండయ్య నాయుడు ఎంపిటిసిలకు భద్రత కల్పించి మండల సర్వసభ సమావేశం జరిగేలా చర్యలు తీసుకున్నారు. కూటమి నాయకులు వైసిపి ఎంపిటిసిలు వస్తున్న కారు అద్దం పగలగొట్టడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇన్ని పరిణామాల మధ్య పోలీసులతో భారీ బందోబస్తుతో మండల సర్వసభ సమావేశం ఎంపిపి మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బి.కొత్తకోట సిఐ జీవన గంగానాథ్ బాబు, పిటిఎం ఎస్ఐ రవికుమార్, ములకలచెరువు ఎస్ఐనరసింహుడు, ఎఎస్ఐ వెంకట్ స్వామి, కానిస్టేబుల్ నాగరాజు గౌడ్, పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

భూ సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అప్పటికప్పుడే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి విఆర్ఒ నుంచి తహశీల్దార్ వరకు గ్రామాలలో పర్యటించి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. గతంలో ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే లేక నేడు సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో ప్రతి పేదవాడి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ మంత్రి ఓపికగా విని వీటి పరిష్కారానికి చర్యలు చేపడతామని బాధితులకు హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని దేవళంపేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 శాతం భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్‌లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని భూ బాధితులందరూ రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. మంత్రి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సదస్సుకు అర్జీదారులు భారీగా హాజరయ్యారు.

సదస్సులో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

కేశపురంలో బోరును ప్రారంభించిన మంత్రి

మండలంలోని కేశపురం గ్రామంలో నూతన బోరును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ముల్లావాండ్లకోటలో నీటి సమస్యకు చర్యలు చేపట్టామని తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మోటార్లు బిగించి గ్రామాలకు నేటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు

- మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజలకిచ్చిన మాట మీద నిలబడి, ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావించి, ప్రజలకు మంచి చేశామని మాజీ సిఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇడుపు లపాయ వ్యవసాయ క్షేత్రంలో కడప కార్పొరేటర్లు, ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలపై నిలదీయాలన్నారు కూటమి ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొ ందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్ల దాటిన పిల్లవాడు ఇంట్లో కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలని ఇంట్లో ఎవరినీ వదిలి పెట్టకుండా ఆశపెట్టారని పేర్కొన్నారు. వారంతా మా డబ్బులు ఏమయ్యాయని నిలదీస్తారని తెలి పారు. ఏ టిడిపి కార్యకర్త ఎవరి ఇంటికి వెళ్లే పరి స్థితి లేదన్నారు. జమిలి ఎన్నికలు 2027లో అంటు న్నారని నెలలు గడిచేకొద్దీ చంద్రబాబులో భయం పెరిగిపోతుందని చెప్పారు. మనం రెట్టిం చిన ఉత్సాహంతో ముందుకెళు తున్నామని చెప్పారు. మన ప్రభుత్వం మళ్ళీ రాగానే నాతో పాటు ఈ కష్టాల్లో ఉన్నవారికి మంచిరోజులు వస్తాయాని తెలి పారు. ఇబ్బందులు కొంతకాలం ఉంటాయి, మనల్ని ప్రలోభాలకు గురిచేసినా కొంత ఓపిక పట్టాలని చెప్పారు. మీకు నా తమ్ముడు అవినాష్ అందు బాటులో ఉంటాడని మీకు ఏ అవసరం వచ్చినా తనను కలవండని చెప్పారు. తప్పకుండా సాయం చేస్తారు, నేను కడప బిడ్డను కాబట్టే మీరంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం, మీరందరి ప్రేమ ఎప్పటికీ మరిచిపోనన్నారు. మనం ఇంత త్వరగా ప్రజల్లోకి వెళ్ళాల్సి వస్తుందనుకోలేదని చెప్పారు. చంద్రబాబు బాదుడే బాదుడులాగా పాలన సాగిస్తున్నారని, సూపర్ సిక్స్ లేదు సూపర్ సెవెన్ లేదు, అందుకే మనం పోరుబాట పట్టాల్సి వస్తుందని చెప్పారు. ఇప ్పటికే రైతు ధర్నా చేశామని ఈ నెల 27న కరెంట్ బిల్లులపై మరో నిరసన కార్యక్రమం, జనవరి 3న విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్‌పై వారి తరుపున మరో కార్యక్రమం చేయాల్సి వస్తుందని చెప్పారు. మీ అందరి సహాయ సహకారాలు కావాలి, మీ రం తా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని చెప్పారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జగన్

ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రార్థనలు

ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాల్గొన్ని బంధువులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా జిల్లాలో నాలుగు రోజుల పర్యటన కోసం మంగళవారం బెంగుళూరు నుండి హెలి కాప్టర్‌లో ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి జగన్ విచ్చేశారు. తండ్రికి నివాళులర్పిం చిన అనం తరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న నెమళ్ల పార్కు సమీపంలోని ఓపెన్ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో హజరయ్యారు. ముందస్తు క్రిస్మస్ ప్రార్థనలను ఫాదర్ నరేష్ చేపట్టగా అ ప్రార్థనల్లో బంధువులతో కలిసి జగన్ పాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం తన తల్లి విజ యమ్మ, సతీమణి భార తితో పాటు బంధువులతో కలిసి విందు భోజనం చేశారు. బంధువులను, వైసిపి నాయకులను అప్యా యంగా పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విజ యమ్మకు జగన్ ఎదురు పడ డంతో ఆమె తన కొడు కును ఎంతో ప్రేమగా హక్కున చేర్చుకొని ఆశీర్వ దించారు. జగన్‌ను చూడ గానే ఒక్కసారిగా అక్కు ను చేర్చుకున్న విజయమ్మ ఆశీర్వాదం తెలియ జేయడమే కాకుండా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కడప వైసిపి నాయకులతో సమావేశం అయ్యారు. ముం దస్తు క్రిస్మస్ ప్రార్థనల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, సుధీకర్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమ ర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రావ ుచంద్రారెడ్డి, నాయకులు మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డితో పాటు వైఎస్ఆర్ బంధువులు పాల్గొన్నారు.

ఆరు నెలలకే విద్యుత్ ఛార్జీల బాదుడు : 'గడికోట'

మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను అమాంతంగా పెంచి సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురిచేస్తోందని, విపరీతంగా నిత్యావసర సరుకులు పెంచి మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో విద్యుత్ ధార్జీల బాదుడుపై వైసిపి పోరుబాట పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలిసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మేనిఫెస్టోలో సైతం కూటమి ప్రభుత్వం చేర్చిందని అలా అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ 6 నెలల్లోనే రూ.16 వేల కోట్లు పెంచిందని చెప్పారు. ఈనెల 27న విద్యుత్ ఛార్జీలపై బాదుడిపై వైసిపి పోరుబాట పడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, రామాపురం జడ్‌పిటిసి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హరూన్ బాషా, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాధక్ అలీ, రిహాజు రెహ్మాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీ ఖాన్, జిఎండి ఇర్షాద్, అబూజర్, నవాజ్, ఖలీల్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** విద్యుత్ ఛార్జీల బాదుడుపై ఈ నెల 27న నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మదనపల్లె నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. నిరసన కార్యక్రమ వాల్ పోస్టర్లను వైసిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను అమాంతం పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఈశ్వర్ నాయక్, రమేష్, చరణ్, మునిశేఖర్, వేణు, మల్లికార్జునరెడ్డి, కొత్తపల్లి మహేష్ బాబు, జబ్బర్, యాసిన్ పాల్గొన్నారు.

డిజిటల్ సౌలభ్యాలను వినియోగించుకోవాలి

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రఘురాం

మాట్లాడుతున్న రఘురాం

ప్రజాశక్తి - రాయచోటి

వినియోగదారులు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యాలను వినియోగించుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం పేర్కొన్నారు. మంగళవారం రాయచోటిలో జాతీయ వినియోగదారుల దినోత్సవం - 2024ను సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా వినియోగదారుల రక్షణ చట్టం డిసెంబర్ 24,1986 నాడు చట్టరూపం దాల్చిందని, అనంతరం వినియోగదారుల రక్షణ చట్టం - 2019 ని 20 జూలై 2020 నుంచి అమలులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయాన్ని పొందడానికి వారి సమస్యలను పరిష్కరించడానికి నిబంధనలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ చట్టంలో ఈ కామర్స్‌కు సంబంధించిన వినియోగదారుల సమస్యలను కూడా పేర్కొన్నారని తెలిపారు. కోవిడ్-19 తర్వాత వర్చువల్ విచారణ పద్ధతి ఆడియో, వీడియో ద్వారా నిర్వహించబడే కోర్టు విచారణలకు ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2020 నవంబర్ 6 నుంచి అన్ని న్యాయస్థానాలు వర్చువల్ మోడ్‌కు మారడానికి అనుమతించడాన్ని తెలిపారు. ఈ వర్చువల్ విచారణ పద్ధతి వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వినియోగదారులు న్యాయస్థానాలు ఉపయోగించే వర్చువల్ పద్ధతి ద్వారా వారి సమస్యలకు పరిష్కారం పొందాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌతమ్ కుమార్

అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలి

- బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పార్లమెంటులో హోం శాఖ మంత్రి అమిత్‌షా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు మాయావతి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన్ సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతం కుమార్ మాటా ్డుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను మతతత్వ పార్టీ నాయకుడు, హోంశాఖ మంత్రి అమిత్‌షా, సాక్షాత్తు పార్లమెంటులో అగౌరవంగా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. ఈ సంఘటనను తెలుగుదేశం, వైసిపి, జనసేన పార్టీలు ఖండించకపోవడం చాలా దురదృష్టక రమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యుగంధర్, జిల్లా నేతలు ఆంజనేయులు, బాలాజీ, శ్రీనాథ్, గంగాధర్ మహేష్ మరియు, తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి మల్లికార్జున, పట్టణ అధ్యక్షుడు గూటం మహేష్, న్యాయవాది మంద నాగేశ్వరరావు, బహుజన వాదులు రవిశంకర్, నాగేశ్వర్, రెడ్డయ్య, రమణ, నాగీ, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులపై సమగ్ర సర్వే చేపట్టాలి

- అదనపు డిఎంహెచ్ఒ శైలజ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిబి, కుష్టు వ్యాధులపై వైద్యాధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది ఇంటింటా సమగ్ర సర్వే నిర్వహించాలని అదనపు డిఎంహెచ్ఒ శైలజ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం రాజంపేట డివిజన్ పరిధిలోని ఆకేపాడు, నందలూరు, పెనగలూరు పిహెచ్‌సిలకు సంబంధించిన కమ్యూనిటీ హెల్త్ అధికారులకు ఈడిగపాలెం ఆరోగ్య కేంద్రంలో టిబి, కుష్టు వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య సిబ్బంది వ్యాధిగ్రస్తుల ఇళ్లకు సందర్శనకు వెళు తున్నారా, లేదా అని, వ్యాధిగ్రస్తుల ఇంటి కుటుంబ సభ్యులకు టిబి నియంత్రణ తెరఫీ ఇస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ పంచాయతీ రిపోర్టులను తనిఖీ చేశారు. కుష్టు వ్యాధి సర్వేపై తనిఖీ నిర్వహించారు. టిబి, కుష్టు వ్యాధులపై వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ శేఖర్, వైద్యులు డాక్టర్ అశ్విని చంద్ర, డాక్టర్ అశోక్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చెన్నారెడ్డి, సుబ్బు, యుడిసి సిద్ధరామయ్య, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, మల్లికార్జున, జగన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు డిఎంహెచ్ఒ శైలజ

హత్య కేసు నమోదు చేయాలి

- పౌరహక్కుల సంఘం నాయకులు

ప్రజాశక్తి- రాయచోటి

హనుమంతు అనే వ్యక్తి మృతికి కారకులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్‌చేశారు. వారు మంగళవారం కాల్పుల సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి రవిశంకర్ ఆయన మాట్లాడుతూ సంబేపల్లె మం డలంలో నామాల గుట్టకు చెందిన వారు పది రోజుల కిందట కాటిమా యకుంటకు వచ్చి మేకలు కాశారన్నారు. ఆదివారం తెల్లవారు జామున వారు యథావిధిగా పక్క పల్లెలకు అడుక్కో వడానికి వెళుతుండగా పక్కనున్న గుట్టలోనుంచి ఒక్కసారిగా కాల్పులు జరగడంతో మొదటగా హనుమంతు కింద పడ్డాడని తెలిపారు. అతన్ని లేపడానికి వచ్చిన రమణపైనా కాల్పులు జరిపారని, ఈ సంఘటలో హనుమంతు మృతిచెందారని పేర్కొన్నారు. వీరిపై కాల్పులు జరిపిన వారు ఎంతటి వారైనా పోలీసులు నిష్పక్ష పాతంగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి వారిపై హత్యానేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రమణకు మూడు నెలల పాప, మూడు సంవత్సరాలు పాప ఉందని చెప్పారు. మృతునికి రూ. 25 లక్షలు తీవ్రంగా గాయపడిన కుటుంబానికి రూ. 15 లక్షలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అలాగే పిల్లలకు విద్యవైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న వారిని గుర్తించి రికవరి చేసుకుఓవాలన్నారు. ఆయన వెంట పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శ సి .వెంకటేశ్వర్లు, బహుజన నాయకులు నాగార్జున, శ్రీనివాసులు, దళిత నాయకులు ఉన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న నాయకులు

ఎస్‌సి కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-సుండుపల్లి

ఎస్‌సి కార్పొరేషన్ నిధులు మంజూరు చేసి లబ్ధిదారులకు అందేలా చూడాలని కలెక్టర్ శ్రీధర్ చామకుర్తికి ప్రజా సంఘాల మండల అధ్యక్షులు బండి సుబ్బరాయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఎస్‌సి కార్పొరేషన్ నిధులకు సంబంధించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలో ఎస్‌సిలకు వర్గీకరణ పేరుతో చిచ్చుపెట్టి నిధులను పక్కదారి మళ్లీస్తున్నారని వాపోయారు. ఆరేళ్లుగా ఎస్‌సి కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని వాపోయారు. ఇటు ప్రజాప్రతినిధులు కానీ, అధికారులకు పట్టిం చుకున్న పాపాన పోలేదని వాపోయారు. కేవలం సంబరాలు ఏర్పాటు చేసుకుంటూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతులకు ట్రాక్టర్లను సబ్సిడీలు కింద ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు చొరవ తీసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

2న చింతచెట్లకు వేలం పాట

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ఆర్‌అండ్‌బి పరిధిలోని చింత చెట్ల ఫల సాయం తీసుకు నేందుకు జనవరి 2వ తేదీన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఎఇ బొర్రయ్య తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రామసముద్రం మండలంతో పాటు మరో 16 రీచ్‌లలోని 200లకు పైగా ఉన్న చింతచెట్లకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఆర్‌అండ్‌బి అతిథి భవనంలో జరిగే బహిరంగ వేలం పాటలో పాల్గొని చింతచెట్లను దక్కించు కోవాలని తెలిపారు.

ఎమ్మెల్యే నల్లారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండలంలోని వాల్మీకుల సమస్యలను పరిష్కరించాలని మహర్షి వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు విష్ణు చైతన్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు స్థలం కేటాయించాలని, బిసి-ఎకి కేటాయించిన 9వ రేషన్ షాపును వాల్మీకి కులస్థులకు కేటాయించాలన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న విఠలం పంచాయతీ కుందేళ్లవారిపల్లికి రోడ్డు వేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను పరిశీలించి, పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణ, దండువారిపల్లి రమణ, రమేష్, రామచంద్ర, సదా, అనిల్ పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ రవికుమార్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం ప్రభు త్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ రవికుమార్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఫైరోజా బేగం డిఎంఅండ్‌హెచ్‌ఒగా ప్రమోషన్‌పై శ్రీ సత్యసాయి జిల్లాకి బదిలీ కావడంతో ఇదే ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్ రవికుమార్ మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారందరికీ అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. కార్పొరేటు వైద్యంకు ధీటుగా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు ఆయనకు అభినందనలు తెలిపారు.

శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ : మంత్రి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రేమ, కరుణ, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు సూక్తిని పాటించాలని రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. సందర్భంగా మంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాలి : 'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో విలువలు న్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. బంజార జన్ సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు మూడే హరి చౌహన్ నాయక్ ఆధ్వర్యంలో నగిరిపల్లిలో మంగళవారం 7వ వార్షిక జాతీయ స్థాయి పద్య నాటకం, సాంఘిక నాటికలు, శాస్త్రీయ జానపద బృందనృత్యం కార్యక్రమాల గోడ పత్రికను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంస్క ృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, గిరిజనులు, బంజారాల ప్రాముఖ్యతను చాటే సాంస్క ృతిక, సాంప్రదాయ కట్టుబాట్లు, ఆచారాలు, వ్యవహారాలు వ్యక్తం చేసే ఇలాంటి కార్యక్రమాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. శ్రీవేంటేశ్వరస్వామి పరమ భక్తుడు, గిరిజనుడైన శ్రీస్వామి హథిరాం బావాజీ ప్రాముఖ్యతను తెలియజేసే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బంజారా జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సాంస్కృతిక, సాంప్రదాయాలను కాపాడి భవిష్యత్ తరాలకు అందించేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. గిరిజనుల ఐక్యత, వారి అభివ ృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27, 28వ తేదీల్లో తిరుపతి శ్రీవేంటేశ్వర విశ్వవిద్యాలయంలోని, శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెయస్ ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్, వినోద్ రాథోడ్, నాగేంద్ర, శ్రీనివాసులు, రాజానాయక్, సౌందర్ నాయక్, ఇతర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

బాధితుడితో మాట్లాడుతున్న అధికారులు, చమర్తి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దకారంపల్లె రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, అటువంటి వారి సమస్యలను గ్రామంలోకి వచ్చి పరిష్కారం మార్గం చూపేలా సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షులు అనసూయదేవి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, మాజీ సర్పంచ్ దొరబాబు, మేడా జానకిరామ్, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధులు జగదాభి పాండురాజు, పరశురాం నాయుడు, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు, యువ నాయకులు హస్తివారిపల్లె రామ్మోహన్, తేజాల ఆనంద్, రామ్మోహన్ పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండల కేంద్రంలోని సుండుపల్లి గ్రామ సచివాలయం రెడ్డివారిపల్లిలో స్పెషల్ ఆఫీసర్ జయరాముడు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల సమస్యలు గురించి తెలుసుకున్నారు. అనంతరం అర్జీలు స్వీకరించారు. తహసీల్దార్ దైవాదీనం మాట్లాడుతు సదస్సులో 84 అర్జీలు వచ్చాయని వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, విఆర్ఒ వెంకరమణ, సంతోష్ నాయక్ ప్రజలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పుల్లంపేట తహశీల్దారు అరవింద్ కిషోర్ తెలిపారు. మడుగు పంచాయతీ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** రెవెన్యూ సదస్సుల ద్వారా నిజమైన భూ హక్కుదారులకు సత్వర న్యాయం చేకూరుస్తున్నట్లు తహశీల్దార్ ధనుంజయులు తెలిపారు. నిమ్మనపల్లి గ్రామానికి సంబంధించిన వారపుసంతలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించిన ప్రతి సమస్యను అర్జీ రూపంలో ప్రజలు సమర్పించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపరిచి, రసీదు ఇస్తూ, నిర్దేశిత కాల పరిమితిలోగా పరిష్కరిస్తున్నామన్నారు. రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి వెంకటేష్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలోని భూములను కొనడం, అమ్మడం నేరమన్నారు. సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేశాయమన్నారు. కార్యక్రమంలో మీడియా కో-ఆర్డినేటర్ రాజన్న, మాజీ మాజీ జడ్‌పిటిసి రెడ్డప్పరెడ్డి, నాయకులు శ్రీపతి, సుధాకర, మహేష్‌రెడ్డి, శ్రీనివాసులు, మండల సర్వే గోపీనాథ్, రిసర్వే డిటి సిరాజుద్దీన్, సబ్ రిజిస్టర్ కార్యాలయాధికారి అష్రఫ్, అటవీశాఖ అధికారి దీప, దేవాదాయ శాఖ అధికారి, ఎఎస్ఐ జిల్లాని భాష, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **పీలేరు:** రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు, రైతుల నుంచి అందిన వినతులను 45 రోజుల్లోగా పరిష్కారం చూపుతామని పీలేరు తహశీల్దారు ఎం.భీమేశ్వరరావు తెలిపారు. ముడుపులవేముల గ్రామంలో ప్రజలు, రైతుల సమస్యలపై రెవెన్యూ సదస్సు ఇన్‌ఛార్జి పల్లవోలు హేమచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతుల నుంచి దారి, ఇంటి పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యుటేషన్ వంటి పలు రకాల సమస్యలపై లిఖిత పూర్వక అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమా, నోడల్ ఆఫీసర్ పీలేరు మండల తహశీల్దార్ భీమేశ్వరరావు, రెవెన్యూ, సచివాలయ, పోలీస్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ:** రైతుల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ భార్గవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ సచివాలయంలో జిల్లా ఆర్టికల్చర్ అధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్వే దేవి, విఆర్ఒ అనంతరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **కలికిరి:** గ్రామాలలో రెవెన్యూ సదస్సులతోనే భూముల యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ మహేశ్వరి బాయ్ తెలిపారు. పల్లవలు మేడికుర్తి గ్రామం గడి విలేజ్‌లో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నవీన్ కుమార్, మండల సర్వేర్ రెడ్డప్ప, ఎండోమెంట్ అధికారిని, వీఆర్వో శ్రీనివాసులు, అటవీ శాఖ అధికారిని, సచివాలయ సిబ్బంది, ఎఎస్ఐ మధుసూదనాచారి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచంద్ర యాదవ్, రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

కొత్త నేర చట్టాలతో తీవ్ర నష్టం

ప్రజాశక్తి-గాలివీడు

కొత్త నేరచట్టాలతో కోర్టుల కంటే పోలీసులకే అధికారాలు ఎక్కువ అని దీని వల్ల సామాన్యులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు సి. సుబ్రమణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం వెలిగల్లు ప్రాజెక్టు వద్ద కడప, అన్నమయ్య జిల్లాల న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నేర చట్టాలు ప్రజల హక్కులు హరించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటి స్థానంలో కొత్త నేర చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను మరింత మెరుగుపరుస్తామని చెప్పి అంతకంటే ఘోరమైన చట్టాలు తీసుకొచ్చారని వాపోయారు. దీని వల్ల న్యాయవ్యవస్థ కంటే పోలీసులకు ఎక్కువ అధికారాలను కట్టబెట్టారని, రాచరిక పాలన వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నేరం జరిగినప్పుడు పోలీసులు ఎఫ్ఐఆర్‌ను కచ్చితంగా వెంటనే నమోదు చేసి తర్వాత నేరంపై విచారణ చేయాలని పాత నేర చట్టాలు చెబుతుండగా, కొత్త నేర చట్టాల ప్రకారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే మూడు రోజుల వరకు ప్రాథమిక విచారణ చేసిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలా!? వద్దా!!? అని పోలీసులే నిర్ణయించే అధికారం కొత్త చట్టాల్లో కల్పించారని పేర్కొన్నారు. దీని వల్ల పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేయని పక్షంలో కోర్టు ఆదేశాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసు కొనే అవకాశం ప్రజలకు ఉండగా కొత్త చట్టాలలో కోర్టు అధికారాలను తొలగించారని అన్నారు. నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత 24 గంటల్లో కోర్టులో హాజరు పెట్టాలని అవసరమైతే విచారించడానికి 15 రోజుల్లోగా పోలీసులు మళ్లీ నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని పాత చట్టాలు చెబుతుండగా, 90 రోజుల వరకు కూడా నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని కొత్త చట్టాలు చెప్పడం అంటే నేరం చేయని వారు కూడా నెలల కొద్దీ జైల్లో మగ్గిపోయే అవకాశం వస్తుందని వారు అన్నారు. నిందితులను కోర్టుకు హాజరపరిచేటప్పుడు అరుదైన కొన్ని కేసుల్లో మాత్రమే సంకెళ్లు వేయాలని, నేరం రుజువు కానీ నిందితులను సంకెళ్లు వేసి అవమాన పరచకూడదని సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా దిక్కరించి అన్ని కేసుల్లోనూ నిందితులకు సంకెళ్లు వేయవచ్చునని కొత్త చట్టాన్ని తీసుకురావడం ఏ నాగరికత ఈ చట్టంలో ఇమిడి ఉందో అర్థం కావడం లేదని చెప్పారు. పాత చట్టాలలో ఉండే రాజా ద్రోహం సెక్షన్ 124 ను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికీ దానిని మళ్లీ దేశద్రోహం పేరుతో యథాతథంగా బిఎన్ఎస్ సెక్షన్ 152లో తీసుకురావడం సుప్రీంకోర్టును ధిక్కరించడమేనని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐఎఎల్ నాయకులు రెడ్డయ్య, రాజకుమార్ రాజు ఆనంద్ కుమార్, కృష్ణయ్య, చిన్నయ్య నాగముని ఖాదర్‌బాషా, సిద్దయ్య, హ్యూమయున్ బాషా, మహమ్మద్ బేగ్ నిరంజన్ హిదాయతుల్లా బి.వి. రమణ, ఆదిరెడ్డి, నాయక్, రవిశంకర్, ఎస్ఎండి రమణ, వరలక్ష్మి, రమణ, ఆర్‌డి ఆనంద్ ఉత్తేజ్ కుమార్ సయ్యద్‌బాష ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్

'కుల దహనం' సదస్సును విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న పిటిఎం శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారతీయ అంబేద్కర్ సేన (బాస్) 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 29వ తేది ఆదివారం మదనపల్లెలో నిర్వహిస్తున్న 'కుల దహనం' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారతీయ అంబేద్కర్ సేన నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బాస్ కార్యాలయంలో బాస్ రాష్ట్ర కన్వీనర్ ఉలగనాధన్ గణపతి అధ్యక్షతన సమావేశానికి వ్యవస్థాపకుడు పిటిఎం శివప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సమస్యను వ్యూహాత్మకంగా జఠిలం చేసి, అంబేద్కర్ కుల నిర్మూలనా ఉద్యమాన్ని బిజెపి తిరోగమనం వైపుకు మల్లించిందని, ఈకుట్రను అర్థం చేసుకోలేక మాల, మాదిగలు ఒకరిపై మరొకరు కత్తులు నూరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ సమస్యను అడ్డం పెట్టుకొని బిజెపి వ్యూహాత్మకంగా తిరోగమనం వైపుకు మల్లించిన కుల నిర్మూలనా ఉద్యమాన్ని తిరిగి పురోగమనం బాటలోకి మల్లించడానికే భారతీయ అంబేడ్కర్ సేన కుల నిర్మూలనా ఉద్యమాన్ని భుజాలకు ఎత్తుకుందన్నారు. కుల దహనం పేరుతో కుల నిర్మూలనా చైతన్య సభను నిర్వహిస్తున్నామని, బాస్ శ్రేణులతో పాటు, కుల నిర్మూలనను కోరుకొనే వారందరూ ఈసభకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని శివప్రసాద్ కోరారు. కార్యక్రమంలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, బాస్ స్టేట్ కన్వీనర్ ఉలగనాధన్ గణపతి, రాష్ట్ర కార్యదర్శులు కె.వి. రమణ, పల్లం తాతయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.దొరస్వామి, నీరుగట్టి రమణ లతో పాటు చిత్తూరు జిల్లా కో-కన్వీనర్ వినోద్ కుమార్, అన్నమయ్య జిల్లా నాయకులు చాట్ల బయన్న, పి. రవిశంకర్, బురుజు రెడ్డిప్రసాద్, జనార్ధన్, ఇర్ఫాన్, బాస్ ఉద్యమ గాయకుడు సొన్నికంటి రెడ్డెప్ప పాల్గొన్నారు.

ఇ-పంట నమోదు తప్పనిసరి

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఇ-పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని చింతపర్తి 1 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఒ మాట్లాడుతూ వరి, టమోటా, మామిడి సాగు చేసిన ప్రతి రైతు పంటల భీమాకు ప్రీమియం కట్టుకోవాలని సూచించారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలిపారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయశాఖ ద్వారా నిర్వహించబడుతోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వాణిశ్రీ, ఏవో హేమలత, రైతులు, ఆర్ఎస్‌కే సిబ్బంది **పుల్లంపేట :** మండల పరిధిలోని పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం టి.కమ్మపల్లి పంచాయతీలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రబీ పంటకు సంబంధించిన ఇ-పంట నమోదు రైతు చంద్రశేఖర్ నాయుడు పొలంలో రైతులందరికీ ఇ-పంట నమోదు చేయించడంపై ఎఒ తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి పి.మస్తాన్ మాట్లాడుతూ రైతులందరూ కూడా ఈ పంట నమోదు చేయించుకోవడం, ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు వివరించారు. ద్రవ జీవామృతం ఘన జీవామృతం కషాయాలు వాడటం వలన ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, దిలీప్ కుమార్, రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్

విజ్‌డమ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

'విజ్ డమ్'లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరులోని విజ్ డమ్ సిబిఎస్‌సి విద్యా సంస్థలో చైర్మన్ డాక్టర్ టి.ప్రదీప్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీనగర్ విజ్ డమ్ సిబిఎస్‌సి స్కూలులో సిఐ హేమసుందర్, కొత్త బజార్ విజ్ డమ్ హైస్కూలులో ఎస్ఐ నవీన్ కుమార్ బాబు హాజరయ్యారు. విద్యార్థులు క్రిస్మస్ వేడుకలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చైర్మన్ ప్రదీప్ క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టత, ప్రాముఖ్యాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ టి.మధుసూదన్, ప్రిన్సిపల్ టి.ప్రియాంక, అకాడమిక్ ఇన్‌ఛార్జ్ పి.ముఖీబ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో...

రాయచోటి : స్థానిక శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను కడప డివిజన్ ఎజిఎం డి.రమణయ్య ఆదేశాలతో ప్రాంతీయసంచాలకులు పి.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాంటా క్లాస్, ఏంజెల్స్ వేషధారణలతో శ్రీచైతన్య సిబిఎస్ఇ పాఠశాల ప్రాంగణమంతా ఆహ్లాదకరంగా మారింది. క్రీస్తుపోత్సవంతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం యేసుబు నం అనే నాటకాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా చేతులమీదుగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన క్రిస్మస్ విశిష్టతను పిల్లలకు వివరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అత్యంతవేడుకగా జరుపుకునే ఏకైక పండుగ ఇదేనన్నారు. అందరినీ ప్రేమించడమే యేసు సందేశ మని ఒక పశువుల పాకలో మేరీ మాత డిసెం బర్ 24 అర్ధరాత్రి ఏసుకు జన్మనిచ్చిందన్నారు. కార్యక్రమంలో కో- ఆర్డినేటర్ కుబుంబరావు, ప్రిన్సిపల్ వి.శివార్జున రెడ్డి, కళాకారులు.. ఎ. నాగసురేంద్ర, వైస్ ప్రిన్సిపల్ కె.బీవానందం, డీన్లు, అల్లాబక్షు, పి.ప్రసాద్, సురేష్, కిరణ్,శివ ప్రసాద్, నర్సింహులు, రెడ్డిశేఖర్, ఇన్‌ఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా రాజు హైస్కూల్లో....

రాజంపేట అర్బన్ : పట్టణంలోని రాజు హైస్కూల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల సిఇఒ రఘురామరాజు, హెచ్ఎం మోహన్‌రెడ్డి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. పలువురు విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణతో అలరించారు. అలాగే క్రీస్తు జనన ఆవశ్యకతను తెలియచేసే నాటక ప్రదర్శన చేశారు. అనంతరం రఘురామరాజు, మోహన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు సందేశం ప్రేమింపబడాలన్నదే క్రీస్తు సందేశం అన్నారు. అలాగే తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడునని క్రీస్తు సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృష్ణవేణి, రతిదేవి, రాజేశ్వరి, మాలతి, చందన, సోనీ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సోమశేఖర్

జాతీయ అవార్డుకు 'గురుకుల' విద్యార్థులు

ప్రజాశక్తి-కలికిరి

విప్రో ఎర్తియన్ 2024 నేషనల్ అవార్డుకు ఎంజెపి గురుకుల పాఠశాల ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సోమశేఖర్ తెలిపారు. గత నెలలో జాతీయ స్థాయిలో ప్రాజెక్టు పోటీలను ఢిల్లీలో నిర్వహించారు. దేశం మొత్తం మీద 1550 ప్రాజెక్టులను పాఠశాల స్థాయి విద్యార్థులు సమర్పించినట్లు తెలిపారు. 23 ప్రాజెక్టులు మాత్రం జాతీయ స్థాయిలో బహుమతికి ఎంపిక అయ్యాయని, కలికిరి ఎంజెపిఎపిబిసిడబ్ల్యూఆర్ బాలికల గురుకుల పాఠశాల ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వై.సోమశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జె.శ్రీ రూపిక, కె.ఖ్యాతి, టి.భవ్య శ్రీ, ఎం.చందన అగర్వాల్, పి.సుప్రియ, "సస్టైనబులిటీ, వేస్ట్ మేనేజ్మెంట్" అనే అంశంలో జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు వారితోపాటు సైన్సు ఉపాధ్యాయులను అభినందించారు. ఫిబ్రవరి 21, 22వ తేదీలలో బెంగళూరులో విప్రో ఫౌండేషన్ వారు అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులకు రిషద్ ప్రేమ్ జీ (విప్రో చైర్మన్) మరియు అనురాగ్ బెహర్ (సిఇఒ ఆఫ్ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్) చేతుల మీదుగా జాతీయ స్థాయి అవార్డును అందిస్తారు. విద్యార్థులు ఇటువంటి మరెన్నో ఘనతలను భవిష్యత్తులో తమ ఆధ్వర్యంలో సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శంకరయ్య

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిడిఒ శంకరయ్య, హౌసింగ్ ఎఇ లావణ్యలు కోరారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పునాదులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులును గుర్తించి వారికి వెలుగు పథకం ద్వారా ఆర్థిక సాయం అందించి పనులు చేపట్టే విధంగా వెలుగు సిసిలు, ఇంజనీర్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అప్పుడే వారికి నమ్మకం కలిగి త్వరగా పనులు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ఎఇ లావణ్య, సచివాలయ అధికారులు, సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీపై నుంచి పడి యువరైతు మృతి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

ట్రాక్టర్ టాలీ పైనుండి పడి యువరైతు మృతి చెందిన సంఘటన మంగళవారం పిటిఎం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు... మల్లెల పంచాయతీ, చిన్న మేకలవారిపల్లికి చెందిన రామిరెడ్డి (32) సంవత్సరాలు ఇతను తన వరి కోతను కోసి దానిని ట్రాక్టర్ ట్రాలీపై వేస్తుండగా జారిపడి కింద పడ్డాడన్నారు. అప్పుడు అతను స్పృహ కోల్పోయాడు. అతన్ని చికిత్స నిమిత్తం బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ డాక్టర్ల పరిశీలించి చనిపోయినాడని నిర్ధారించారన్నారు. మృతుడు తండ్రి రామిరెడ్డికి మృతదేహాన్ని అప్పగించారు.

పాదరక్షలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శేఖర్‌రెడ్డి

పేదలకు పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని రాయవరం పిహెచ్‌సి పరిధిలోని రాయవరం, పింఛా, చేరుకువాండ్లపల్లి గ్రామాల్లో ఉన్న పేదలు హనుమంతు, నాగిరెడ్డి, నారాయణమ్మకు ఉచితంగా డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చెప్పులు పంపిణీ చేశారు. డాక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ లెప్రసీ రోగులను త్వరిత గతినా గుర్తించి వైద్యం తీసుకున్నట్లైతే అంగవైకల్యం రాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్పర్శ జ్ఞానం లేని, మచ్చలు ఉన్నట్లయితే పరీక్ష చేసి ఉచితంగా మందులు ఇస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వీరనారాయణ, సూపర్ వైజర్ ఎల్లమ్మ, ఎఎన్ఎం నాగభూషణమ్మ, సుభాషిణి, సౌజన్య పాల్గొన్నారు.

సబ్సిడీతో గృహాలకు సోలార్ రూఫ్‌టాప్ : ఎస్ఇ

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ సబ్సిడీతో ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారుల గృహాలకు ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ తెలిపారు. మంగళవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతోనూ, నెడ్ క్యాప్ వారితో పట్టణంలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు ప్రభుత్వం సబ్సిడీ రాయితీ మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇంటి పైకప్పు పైన కనీసం 10 చ. మీ./ 100 చ. అడుగుల స్థలంలో 1 కిలో వాట్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. www.pmsuryaghar.gov.in లో రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ రాయితీ ద్వారా గృహ వినియోగదారులు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. అన్నమయ్య జిల్లాలో 43,730 మంది ఎస్‌సి, 11,872 మంది ఎస్‌టి మొత్తం 55,602 మంది వినియోగదారులు ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రూఫ్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేయుటకు జనవరి 10లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నమోదు ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, నెడ్ కాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ యల్లారెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో వాల్మీకిపురం 1(ఒసి), దిగువబూడిదవేడు (ఒసి-ఇడబ్ల్యూఎస్), టి.సాకిరేవుపల్లి (బిసి డి), గొల్లపల్లి (ఒసి), టి.కొత్తపల్లి (ఎస్‌సి), కె.కురవపల్లి (ఒసి), గంగాదొడ్డి (బిసి డి), గుర్రంకొండ మండలం ఎల్లుట్ల (బిసి ఎ), కలికిరి మండలం నగరిపల్లి (బిసి ఎ) పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేది నుంచి జనవరి 2వ తేది సాయంత్రం 5గంటల లోపు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించి, దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

హమాలీ వర్కర్ల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టమోటా మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ సంక్షేమే టిఎన్‌టియుసి ప్రధాన లక్ష్యమని గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, అధ్యక్షులు వి.ఖాసీం స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక నీరుగట్టువారిపల్లెలోని టమోటో మార్కెట్ యార్డ్‌లో ఎస్‌టిఎం మండిలో టిఎన్‌టియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.వి.ఎస్ మండీ ఎం.డి గౌస్, ముఖ్య సలహాదారులుగా ముసలికుంట నాగయ్య, అధ్యక్షులుగా వి.ఖాసీం, ఉపాధ్యక్షులుగా రామయ్య, ప్రధాన కార్యదర్శిగా షామీర్ రెహమాన్, కోశాధికారిగా ఖుషిద్ రెహమాన్, కార్యదర్శి గా శివ, కార్యవర్గ సభ్యులుగా వేణు, కె.షామీర్, ఎస్.అహమ్మద్, ఎస్.అసీఫ్, సుబ్బరాయుడు, బావాజాన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు, సలహాదారులకు కార్యవర్గ సభ్యులు శాలువ, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రాత్రి వేళల్లో పనిచేసే హమాలీ వర్కర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశాంతి భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అధ్యక్షులు ఖాసీం మాట్లాడుతూ హమాలీలకు ప్రమాద బీమా వర్తింప చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. 2025 నూతన సంవత్సరంలో పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని కూలీల రేట్లు పెంచేందుకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి హమాలీ వర్కర్స్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఇఒ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని అమ్మచెరువుమిట్టలో శ్రీరామాలయం గుడి నిర్మాణ స్థలాన్ని మంగళవారం జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాధ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం నిర్మాణానికి అనువైన స్థలమని, దేవాదాయ శాఖ నిబంధనలకు లోబడి ఆలయాన్ని నిర్మించుకోవాలని ఆలయ అభివృద్ధి కమిటీకి సూచించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన దేవాదాయ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల మల్లికార్జున నాయుడు, కమిటీ సెక్రటరీలు డాన్స్ రెడ్డెప్ప, నాగార్జున, ట్రెజరర్ వెంకటేష్ నాయుడు, గాంధీ, అవుల రమణ, వెంకటేష్ బాబు, వాసుదేవ రెడ్డి, రమణారెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడి : ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తేనెటీగల దాడిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని రేణుమాకులపల్లె, చింపిరెడ్డి వారిపల్లెకు చెందిన పెద్దమద్దయ్య, దిగువ గాలిగుట్టపల్లెకు చెందిన జయరాంరెడ్డి పనులపై వేర్వేరుగా కన్నెమ డుగుకు వచ్చి వారి గ్రామాలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో పెద్దపేరు తేనెటీగలు అకస్మిక దాడిచేసాయి.స్థానికులు గమనించి తంబళ్లపల్లె ఆసుపత్రికి తరలించి వైద్య మందించారు.మెరుగైన వైద్యం కోసం మదనపల్లెకు తరలించారు

'మిట్స్' ప్రొఫెసర్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ కళాశాలలో మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ షకీబ్‌కు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. యాన్ ఎఫిసియెంట్ ఎంసెంబ్లీ డీప్ లెర్నింగ్ మోడల్ ఫర్ ఎస్టిమేషన్ అండ్ ఫోరేకేస్టింగ్ ఆఫ్ టైమ్ సిరీస్ డేటా అనే అంశంపై చేసిన పరిశోధనను గాను డాక్టరేట్‌ను అందించినట్లు ఆయన తెలిపారు. మొహమ్మద్ షకీబ్ ను కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేసారు.

ఎంఐజి లే అవుట్‌ను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నియోజకవర్గంలో ఎంఐజి లే అవుట్ కొరకు ప్రతిపాదించబడిన స్థలాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి ఆదర్శ రాజేంద్రన్, ఎంఐజి లే అవుట్‌కు ప్రతిపాదించిన స్థలం గురించి, వివిధ అంశాలపై సబ్ కలెక్టర్, తహశీల్దార్లతో చర్చించారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ ఖాజాబీ, జూనియర్ ప్లానింగ్ అధికారి, మదనపల్లి పట్టణ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.